విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబరు 2025

అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె : సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రజలకు అంగన్వాడి సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ మొబైల్ ఫోన్లు పంపిణీకి శ్రీకారం చుట్టారని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ మొబైల్ ఫోన్‌లను ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందఠరేగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడికి వచ్చే చిన్నారుల గతిజేలు, బాలింతల సమాచారం మొబైల్ యాప్‌లో అప్లోడ్ చేయాల్సిన క్రమంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ మొబైల్‌లను ఫోన్లను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంగన్వాడీ భవనాల మౌలిక సదుపాయాల కల్పనలో కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించినందుకు కృషి చేస్తానన్నారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారులను తమ పిల్లలుగా భావించి క్రమశిక్షణ విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు.

ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చాలన్నదే లక్ష్యం : బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రాన్ని మార్చాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన ఆరోగ్యం కోసం చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తన సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ప్లాస్టిక్ రహిత బనగానపల్లెగా లక్ష్యంగా ఏడాదికాలంగా కృషి చేస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మంచి గాలి వాతావరణ కోసం బనగానపల్లె వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రజల్లో ప్లాస్టిక్ పారిశుధ్యంపై మరింత అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పిఏ మురళి మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రామలింగారెడ్డి, టిడిపి వాణిజ్యవి బాగా చైర్మన్ టంగుటూరి సీనయ్య, సర్పంచ్ బెడుదుల మహేశ్వర్ రెడ్డి, యడమ కంటి తులసి రెడ్డి, దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఖాసింబాబు,ఉప సర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సొసైటీ చైర్మన్ అత్తర్ కలాం, టిడిపి యువ నాయకులు సంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇస్మాయిల్ ఖాన్, ఎంపీడీవో నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ గుప్తా, పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు,ఏఈ సాయి కృష్ణ, ఈవో సతీష్ కుమార్,సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కల్పన, సచివాలయం ఉద్యోగులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం రక్షణకై ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క రక్షణకై ధర్నా జయప్రదంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి చేస్తుందని అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రద్దుచేసి కొత్తగా వివిజి రామ్‌జి అనే కొత్త బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడం తగదన్నారు. అందుకే ఉపాధి హామీ పథకం యొక్క రక్షణకై రేపు నందికొట్కూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో వ్యవసాయ కూలీలు

ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని సంవత్సరానికి 250 రోజులు పని కల్పించాలని రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీల ప్రమాద బీమా 20 లక్షల రూపాయలు చెల్లించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టంలో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుంకన్న ,వెంకటేశ్వర్లు పటాన్ మౌలాలి ,శ్రీనివాసులు, ఖాజామొద్దీన్ , సామెల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానాలో మరమ్మత్తులు చేసి ఆధునికరించాలి

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని షాదీఖానాను ఎస్ డీపీఐ శ్రీశైలం అసెంబ్లీ బృందం శనివారం సందర్శించింది. షాదీఖానా వినియోగానికి లైట్లు, ఫ్యాన్లు దాత అందజేసినప్పటికీ అవి ఇప్పటివరకు అమర్చబడకపోవడం, వాటి ఆచూకీపై సరైన సమాచారం ఇవ్వకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దింతో నిర్వాహకులు దాత అందజేసిన లైట్లు, ఫ్యాన్లు వెంటనే షాదీఖానాలో అమర్చడం జరిగింది. షాదీఖానాలో కొనసాగుతున్న మరమ్మత్తుల పనులను కూడా నాయకులు పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే సామాజిక వసతుల విషయంలో నిర్లక్ష్యం తగదని నాయకులు స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు హాఫిజ్ షఫీ, కార్యదర్శి తౌసిఫ్, కమిటీ సభ్యులు మునీర్, ఇంతియాజ్, నాయకులు ఫాజుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యకర్త రంగనాయకులకు మాతృవియోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని శాంతినగర్

నందు సీపీఐ కార్యకర్త రంగనాయకులు మాతృమూర్తి బలిపి లక్ష్మీదేవి (55) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. గ్రామానికి చెందిన బలరాముడి సతీమణి లక్ష్మీదేవి సీపీఐ సానుభూతిపరురాలుగా ఉంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట హోటల్ నిర్వహిస్తు జీవనోపాధి కొనసాగిస్తున్నారు. లక్ష్మీదేవి మృతి సమాచారం అందుకున్న సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ ఏఐకేఎస్ మండల కార్యదర్శి పుల్లయ్య, వినయ్,వేణుగోపాల్ రెడ్డి, పెద్దయ్య, రాజశేఖర్ తదితరులు ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. లక్ష్మీదేవి కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు.

హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలో జరుగుతున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మేడం సతీష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి పేరుసోముల పీఠాధిపతి రామ్మోహన్ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని అన్నారు. హిందువుల అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 21వ తేదీ ఆదివారం పట్టణ శివారులోని కెబిఎన్ స్కూల్ నందు హిందూ సమ్మేళన సభను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ముందుగా పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి చెన్నకేశవ స్వామి ఆలయం వరకు ర్యాలీగా బయలుదేరి సభా స్థలానికి చేరుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో హిందూ సోదరులు ప్రతి ఒక్కరు తప్పక పాల్గొనాలని అన్నారు.హిందూ సోదరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



విశాలాంధ్ర - చాగలమర్రి : అందరి సమిష్టి కృషితో పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని వైద్యులు తస్లీమా సుల్తానా పిలుపు నిచ్చారు. మండలం లోని చిన్నవంగలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పల్స్‌పోలియోపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యురాలు సుల్తానా మాట్లాడుతూ ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంలో 0-5 సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, సిహెచ్‌ఓ నర్మద,ఏఎన్ఎం భూదేవి,ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు నాగమణి,వెంకటేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ వ్యాపార టాక్స్‌లు వసూళ్ల వేగం పెంచండి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు గృహ ,వ్యాపార కేంద్రాల టాక్స్‌ల వసూళ్లపై దృష్టి పెట్టాలని ఈవోపీఆర్డి శ్రీనివాసుల శర్మ ఆదేశించారు. మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి మాట్లాడుతూ హౌస్ టాక్స్‌లు గాని వ్యాపార కేంద్రాల పన్నులు గాని పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సచివాలయ సిబ్బందిని సైతం పన్ను వసూళ్ల వేగం పెంచే విధంగా వారిని ప్రోత్సహించాలని కార్యదర్శులకు సూచించారు. గృహ,వ్యాపార కేంద్రాల యజమానులు ఫోన్‌పే లేదా క్యూఆర్ కోడ్ ద్వారా టాక్స్‌లు చెల్లించాలని అనధికారికంగా డబ్బులు చెల్లించి రసీదులు తీసుకోకుండా ఉండడం సరైన మార్గం కాదన్నారు. ఆన్లైన్ ట్రాన్సక్షన్ అయినా ఆఫ్ లైన్ చెల్లింపులైన తప్పనిసరిగా చెల్లించిన మొత్తానికి రసీదులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- కొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో నేడు జరిగే పల్సపోలియోను విజయవంతం చేయాలని వైద్యాధికారులు దీపానాగవేణి, జూబేద, జబీర్‌లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం కొత్తపల్లి, గోకవరం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ఉన్న సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించే కార్యక్రమం నిర్వహిస్తున్నా మని చెప్పారు. అన్ని గ్రామాలలోని తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పకుండా పోలియో నివారణకు రెండు చుక్కలు వేయించాలని వెల్లడించారు .వైద్యసిబ్బందికి సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర - రుద్రవరం : జిల్లా స్థాయిలో 19 న జరిగిన జాతీయ సైన్స్ డే కార్యక్రమంలో రుద్రవరం ఆదర్శ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శశిధర్ గ్రీన్ ఎనర్జీలో భాగంగా మిని వాటర్ క్రేన్ అంశంపై రూపొందించిన వినూత్న శాస్త్రీయ ప్రాజెక్ట్‌తో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరుల ప్రాధాన్యతను ప్రతిబింబించే విధంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్‌లో విద్యార్థి శశిధర్ తన సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక నైపుణ్యాలను చాటి చెప్పడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ విజయానికి పాఠశాల సైన్స్ ఫ్యాకల్టీ అందించిన నిరంతర మార్గనిర్దేశం కీలకంగా నిలిచింది అన్నారు. పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రజినీ సైన్స్ ఫ్యాకల్టీ లలిత నజీయ మున్నిస బేగం,సుప్రియ, విర ప్రకాష్ అగ్రికల్చరల్ జ్యోతి ప్రాజెక్ట్ రూపకల్పన, భావన స్పష్టత, శాస్త్రీయ విశ్లేషణలో విద్యార్థికి అందించిన సహకారం అభినందనీయ మన్నారు. ఈ ఘన విజయానికి కారకులైన విద్యార్థి శేషిధర్‌కు, సైన్స్ ఫ్యాకల్టీకి, అగ్రికల్చర్ ఉపాధ్యయ బృందం ,తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

వారపు సంత ప్రభుత్వ స్థలంలో ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంత ప్రభుత్వ స్థలంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ, పెద్దయ్య, వినయ్, రాజశేఖర్ తదితరులతో ఆయన వారపు సంతలో నెలకొన్న సమస్యలు,నిర్వహణ తదితర వాటిపై చర్చించారు. ఈనెల 15వ తేదీన సీపీఐ నాయకులు వారపు సంత సమస్య లపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై మండల అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టారు. వారపు సంత గతంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రోడ్‌లో నిర్వహించే వారమని దీంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడడంతో ప్రవేట్ స్థలంలో నిర్వహిస్తు న్నామని తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో సంతను ప్రభుత్వ స్థలంలో నిర్వహించేలా ఇప్పటికే రెండు ప్రభుత్వ స్థలాలను పరిశీలించామని డిప్యూటీ ఎంపీడీవో వారికి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలో 50 సెంట్లు



ఖాళీ స్థలాన్ని, ఎర్రవంక బ్రిడ్జి సమీపంలో 17 సెంట్లు స్థలాన్ని సొంత కోసం గుర్తించామని రెండిటిలో ఏదో ఒక స్థలంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పుడు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్థలం సంతలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాదని, ప్రస్తుతానికి అక్కడ మంచినీటి సౌకర్యం కల్పించామని, విద్యుత్ సౌకర్యం,స్థల విభజన, వాహనాల పార్కింగ్ సౌకర్యం పంచాయతీ తరపున తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రజలకు అనుకూలమైన ప్రభుత్వ స్థలంలో సంత నిర్వహిం చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్, సర్పంచ్ శివ రాముడు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో 3వ ర్యాంక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కెఎల్ యూనివర్సిటీ, గుంటూరు నందు డిసెంబర్ 18నుండి 20వరకు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు, ఆంధ్ర యువ సంకల్ప్ 2025 కార్యక్రమంలో భాగంగా జానపద నృత్యలు, జానపద గీతాలు, కవితా రచన, కథా రచన, సైన్స్ మేళా, చిత్రలేఖనం అంశాలలో నిర్వహించిన పోటీల్లో నంద్యాల జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఇందులో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ 2వ సంవత్సరం విద్యార్థిని వి.శ్రావణికి పెయింటింగ్ అంశంలో 3వ స్థానంలో నిలిచి రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా బృందానికి సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్ బాబు టీమ్ మేనేజర్‌గా వ్యహరించారు.

గ్రామకంఠం స్థలాలలో సమస్యలు ఉంటే తెలపండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పెట్నికోట గ్రామంలో సచివాలయం నందు గ్రామకంఠం నివాసాలు స్థలాలపై శనివారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో మండల తెలుగు యువత అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు మాట్లాడుతూ స్వామిత్వ సర్వేను ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్నదని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ కంఠంలో నివాసాలు ఇంటి స్థలాలను సర్వే చేసి యజమానులకు ధ్రువీకరణ హక్కుల పత్రాలను అందజేస్తారని తెలిపారు. దీనివలన యజమానులు నివాసాలను, ఇండ్ల స్థలాలను విక్రయ కొనుగోలుతో పాటు ఆర్థిక లావాదేవీల కోసం వినియోగించుకోవచ్చున్నారు. ప్రజలు గ్రామ కంఠ స్థలాలపై ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి పరిష్కరించుకోవాలన్నారు. గ్రామసభ కార్యక్రమంలో వెంకట శివారెడ్డి, నారాయణరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులను ఆదేశించారు.. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులతో 4 అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సీసీ రోడ్డు, పింఛన్లు, ఇతర సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు నూర్జహాన్, తాహెర్ హుస్సేన్ సావిత్రి, మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల మండల గౌర అధ్యక్షులుగా ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండల వీఆర్‌ఏల గౌరవ అధ్యక్షులుగా వీఆర్వో ప్రసాద్ రెడ్డిని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు వీఆర్‌ఏల మండల అధ్యక్షులు హాజీవలి, ఉపాధ్యక్షులు రమణయ్య ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు వీఆర్వో ప్రసాద్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారానికి, ఆశయాల సాధన కొరకు ఆయన ఎన్నుకున్నట్లు వీఆర్‌ఏలు తెలిపారు. వీఆర్‌ఏలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వాటిపై ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు వీఆర్‌ఏలకు ప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు నాగన్న, చెన్నయ్య,శివ రాముడు,రాజశేఖర్, మద్దిలేటి,గురునాథ్,రమాదేవి,రాజేష్ కుమార్, పెద్దక్కలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి షటిల్ బ్యాట్‌మెంటన్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణం పెండేకంటి వెంకట సుబ్బయ్య ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను సొంత నిధులు రూ.లక్షలతో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి శనివారం ప్రారంభించారు. కీ.శే. బీసీ బాల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు బీసీ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాట్‌మెంటన్ పోటీలను మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డి పోటీలను ప్రారంభించి కొద్దిసేపు షటిల్ ఆడారు. జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మా సోదరుడు బీసీ బాల తిమ్మారెడ్డికి షటిల్ బ్యాడ్మింటన్ ఆట ఎంతో ఇష్టమని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ స్థాయిలో షటిల్ క్రీడకు గుర్తింపు ఉందన్నారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి జయించడంతోపాటు శారీరకంగా దృఢత్వం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, భానుముక్కల సొసైటీ చైర్మన్ కలాం, జెవి కృష్ణారెడ్డి ,బొబ్బల మద్దిలేటి రెడ్డి, మోయిన్ శంకరయ్య, డాక్టర్ పిచ్చయ్య, సుబ్రహ్మణ్యం నెహ్రూ స్కూల్ డైరెక్టర్ రవితేజ రెడ్డి,మధు,ఇస్మాయిల్ ఖాన్, మోహన్ రెడ్డి, మక్బూల్, పుల్లయ్య, బండి హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, సతీష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన చేతుల్లో

విశాలాంధ్ర - చాగలమర్రి : పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని నివారించే బాధ్యత మన చేతుల్లోనే ఉందని జిల్లా బీసీ సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య తెలిపారు. పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి,ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణలో నైపుణ్యాభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుతామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎంపీడీవో తారేకశ్వరి,ఆర్ఐ సత్తార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఏపిఎం నాగమ్మ,సచివాలయాల సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబు కార్యక్రమం తనిఖీ : డీఈవో



విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని రుద్రవరం రాస్తా ప్రక్కన గల ఆదర్శ పాఠశాలలో శనివారం జరిగిన ముస్తాబు కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు పాఠశాలకు చక్కగా ముస్తాబై రావాలనే లక్ష్యంతో ప్రిన్సిపల్ డాక్టర్ ఇస్రాత్ బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం ధరించి బూట్లు వేసుకొని శుభ్రంగా, క్రమబద్ధంగా పాఠశాలకు హాజరవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. బాలురు బెల్ట్ ఇన్‌షర్ట్‌తో తల చక్కగా దువ్వుకొని, పాఠశాలకు రావాలని, బాలికలు రెండు జడలు వేసుకొని బ్లాక్ రిబ్బన్లు ధరించాలని సూచించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతన్యూబ్ నూరి పోయాల్సిన అవసరం ఉపాధ్యాయుల్లో ఎంతైనా ఉందన్నారు. టాయిలెట్స్ కు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు లిక్విడ్ హ్యాండ్‌వాష్ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్ హాజరయ్యి పచ్చదనానికి పెద్దపీట వేస్తూ పర్యావరణాన్ని కాపాడుకొంటూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని - విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ సమ్మేళన సభకు మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లె: స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో హిందూ సోదరులు, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు గాలి మద్దిలేటి రెడ్డి, కమిటీ సభ్యులు టంగుటూరి సీనయ్య, మల్లారెడ్డి,జగన్నాథ్ రెడ్డి తదితరులు హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను పత్రికను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి అందజేసి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ హిందూ సమ్మేళన సభ విజయవంతం కావడానికి అన్ని విధాల సహాయ సహకారాల అందిస్తామని హిందూ సమ్మేళన ప్రతినిధులకు తెలిపారు. బచ్చు శరత్ కుమార్,యాదగిరి, గాదంశెట్టి వేణుగోపాల్, ఎస్ఎస్ఎం,కూరగాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనంత డిగ్రీ కళాశాలకు ఎన్‌సీసీ యూనిట్ మంజూరు



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలకు ఎన్‌సీసీ యూనిట్ మంజూరు చేయడంపై అనంత కళాశాలల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అనంత డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎన్‌సీసీ రైజింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ శశికుమార్ హాజరయ్యారు. కళాశాలలో ఎన్సీసీకి ఎంపికైన విద్యార్థులను లెఫ్టినెంట్ కర్నల్ శశి కుమార్ అభినందించారు. 10 మంది బాలురు, 7మంది బాలికలను ఎన్సిసికి ఆయన ఎంపిక చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా లభించే అవకాశాలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశసేవలో యువత పాత్రపై అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. అనంత విద్యా సంస్థల అధినేత రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అనంత డిగ్రీ కళాశాలకు ఎన్సిసి యూనిట్ మంజూరవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యా సంస్థల చైర్మన్ విజయలక్ష్మి, డిగ్రీ ప్రిన్సిపల్ నరసింహులు, ఇంటర్ ప్రిన్సిపల్ శంకరాచారి, ఎన్సిసి సీటిఓ ఆదిత్య తో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పరిశుభ్రతతో రోగాలు దూరం

విశాలాంధ్ర-కొత్తపల్లి: గ్రామాల్లో ఉన్న ప్రజలు పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం అవుతాయని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. శనివారం మండల కేంద్రంలో సర్పంచు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతలపై మండల కేంద్రంలోని వీదుల వెంట అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలు పరిశుభ్రత పాటించాలి అప్పుడే రోగాలు దూరం అవుతాయి అన్నారు. అందరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లవెంట చెత్త, చెదారం వేయకూడదని, డ్రైనేజీలలో వ్యర్థాలు వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామం బాగుంటేనే.. దేశం అభివృద్ధి



విశాలాంధ్ర - పగిద్యాల : ఇల్లు బాగుంటే వాడా బాగుంటుంది, వాడ బాగుంటే గ్రామం బాగుంటుంది, గ్రామం బాగుంటే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన చుట్టుపక్కల ఉండే పరిసరాలు అన్నీటిని మనమే ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని ఇల్లు బాగుంటే వాడా బాగుం టుంది వాడ బాగుంటే గ్రామం బాగుంటుంది అలానే గ్రామం బాగుంటే దేశం కూడా అభివృద్ధిలోకి నడుస్తుందని కేంద్ర ప్రభుత్వం, మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం రోజు ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థినీలు కలిసి పాట రూపంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోలో విద్యార్థినులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మారుఫ్ ఆసియా, ఎంపీడీవో నాగేంద్ర,అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సాజిత, జుబేర్, డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయ, హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి, టీడీపీ కేసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, అబ్దుల్లాపురం భాష, శివ ప్రసాద్ రెడ్డి, నాగూర్ ఖాన్, నబీ, షాపుద్దీన్, విద్యా కమిటీ చైర్మన్ ఖాజా, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉమారాణి, పాఠశాల అధ్యాపక బృందం, ఆత్మకూరు పట్టణ ఆశా వర్కర్ల బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబరు 2025

విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం, పరిశోధనా దృక్పథాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ను మొత్తం ఏడు థీమ్స్‌తో నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయి ప్రదర్శనలు డిసెంబర్ 16వ తేదీన, మండల స్థాయి ప్రదర్శనలు 17వ తేదీన, జిల్లాస్థాయి ప్రదర్శనలు 20వ తేదీన నిర్వహించామని కలెక్టర్ వివరించారు.. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన 11 మంది విద్యార్థులను ఈ నెల 23వ తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్య కూడా విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో కీలకమని కలెక్టర్ అన్నారు. శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రశ్నించే మనస్తత్వాన్ని, సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన అవకాశాలు, మార్గదర్శనం లభిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో కలెక్టర్ మొక్కను నాటారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, ఎల్.సుధాకర్ జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ అధికారి రంగమ్మ, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ లోకరాజు పాల్గొన్నారు.

ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రత్యేక ఆదోని జిల్లా ఏర్పాటు కొరకు జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా శనివారం రాయలసీమ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. కో కన్వీనర్ భాస్కర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ నిరసన ప్రదర్శనను ముందుగా విద్యావంతుల వేదిక కన్వీనర్ అరుణ్ ప్రారంభిస్తూ దేశంలోని కరువుపీడిత జిల్లాలలో కర్నూలు జిల్లా ఒకటని, అందులోనూ పశ్చిమ ప్రాంతం మరింతగా వెనుకబడి పోయిందని, ఆ ప్రాంతంలో కరువులు, వలసలు తగ్గిపోయి, అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక జిల్లా ఏర్పాటు ఒక్కటే మార్గమని, ప్రభుత్వం చొరవ చూపి ఆదోని ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు డిమాండ్ ఈనాటిది కాదని, దశాబ్దాల తరబడి ఆ ప్రజలు అడుగుతూ ఉన్నారని, ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైనప్పుడే ఆదోని ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావలసిన అవసరం ఉందన్నారు. విరసం బాధ్యులు పాణి మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు ఒక ప్రజాస్వామిక కోరికయని, ప్రభుత్వాలు తమ సొంత రాజకీయాలను ప్రక్కనపెట్టి,సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీమ విద్యార్థి సంఘం నాయకులు సీమ కృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాయకులు ఉద్దేశ పూర్వకంగానే రాయలసీమను, పశ్చిమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ చేస్తున్నారని, ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసినప్పుడే ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి, ఇక్కడి యువతకు ఉద్యోగావకాశాలు దొరుకుతాయని, ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నాటి నిరసన కార్యక్రమంలో ప్రజా పరిరక్షణ సమితి నాయకులు డేవిడ్, జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీరాములు, ఎస్డీపీఐ నాయకులు చాంద్ బాష, రిటైర్డ్ లెక్చరర్ రమేష్, ప్రజాభ్యుదయ సంస్థ నాయకులు దుగ్గప్ప, బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు తూర్పాటి మనోహర్, రైతు నాయకులు శివ నాగిరెడ్డి, బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకులు మోజెస్, విద్యార్థి సంఘం నాయకులు రవికుమార్, ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి, బహుజన మేధావుల ఫోరం నాయకులు అన్వర్ హుస్సేన్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న పాల్గొని ప్రసంగించారు.

విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ అవసరం అని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పర్యావరణం - అవకాశాలు అంశంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుండే పర్యావరణంపై అవగాహన కల్పిస్తేనే భవిష్యత్తులో స్వచ్ఛమైన నగరం, ఆరోగ్యకరమైన సమాజం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తడి, పొడి చెత్త వేర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగ విధానాలు, హరిత ఇంధన వినియోగం, వర్షపు నీటి సంగ్రహణ, నీటి శుద్ధి కేంద్రాల ప్రాధాన్యత వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల నుండే పర్యావరణ పరిరక్షణ అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడే ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ మల్లికా బేగం పాల్గొన్నారు.

గుడిపాడులో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని గుడిపాడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు పశు వైద్యులు చికిత్సలు చేశారు. శనివారం రాష్ట్రీయ గోకుల మిషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 35 పశువులకు వైద్య చికిత్స చేసినట్లు పశు సంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమంత్ కుమార్, ఉప సంచాలకులు డాక్టర్ వసంత లక్ష్మి, రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పశువులపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించి ముందస్తు పరీక్షలు చేయించిన తర్వాత చికిత్సలు చేపించాలని అన్నారు. ఉచిత పశువైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పశువుల సంరక్షణకు కృషి చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, మల్లన్న, సుబ్బయ్య, సునీల్ కుమారు, సాగు నీటి సంఘము అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, గొర్రె కాపరి గంగారాముడు, రైతులు సిబ్బంది ఉమామహేశ్వరి తదితరులు ఉన్నారు.

తెలుగు యువత మండల అధ్యక్షుడిగా వీరేష్

విశాలాంధ్ర -హొళగుంద : మండల తెలుగు యువత మండల అధ్యక్షునిగా బకాడి వీరేష్ నియమితులయ్యారు.తన సేవలను గుర్తించి తెలుగు యువత మండల అధ్యక్షునిగా నియమించిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు వీరేష్ ను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

చేతి పంపుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక ఎస్సీ కాలనీలోని నాల్గో వార్డులో గత కొన్ని రోజులుగా నిరుపయోగంగా ఉన్న చేతి పంపుకు శనివారం మెకానిక్ పౌలయ్య మరమ్మతులు చేపట్టారు. కొత్త పరికరాలు అమర్చి నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేతి పంపులు చెడిపోయి నట్లైతే మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.

రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలి

విశాలాంధ్ర-గోనెగండ్ల: వ్యవసాయ ఋణాలు రైతులు సకాలంలో రిన్యువల్ చేసుకోవాలని జిల్లా రిజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, గోనెగండ్ల ఎస్బీఐ బ్యాంకు చీఫ్ మేనేజర్ టి.నరేష్ బాబు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మధు మనోహర్, రిలేషన్ సిప్ మేనేజర్ రవికుమార్‌లు అన్నారు. అన్నదాత ఉత్సవాలు అందులో భాగంగా గోనెగండ్ల ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతి థులుగా జిల్లా రిజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, హాజరు అయ్యారు. ఈ సందరర్భగా వారు మాట్లాడుతూ బ్యాంకులో సకాలంలో క్రాఫ్ లోన్స్, రీన్యువల్, కేఎస్ ఆర్, కేఎఫ్ ఈఎల్, డైరీ, పీఎఫ్ ఎంఈ, రైతులకు సంబంధించిన ఇతర రుణాల గురించి వివరించారు. ఉసేన్ ప్ప, కె.రాఘవేంద్ర, రవి, సత్య వతి, మినీ బ్యాంకు బీసీలు, శివ, బడేసానాయుడు, అక్బర్ పాల్గొన్నారు.

బాబు వల్లే గ్రామాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - హొళగుంద: ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం.నభీ అన్నారు. గజేహళ్లిలో శనివారం ఉపాధి నిధులు రూ.5 లక్షలతో మాజీ జెడ్పీటీసీ సభ్యులు తిమ్మారెడ్డి ఇంటి నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. నభీ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠ ప్రసాద్ సహకారంతో గ్రామానికి రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారులన్నీ బాగుపడుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కొత్త రోడ్డు వెయ్యడం వల్ల ప్రజల రాకపోకలకు ఎంతో అనుకూలమవుతుందన్నారు. సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ ఆధ్వర్యంలో కొత్త రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నబి, టీడీపీ నాయకులు గిరిమల్ల, పంపావతి, రామలింగ, రామ, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయండి

విశాలాంధ్ర -హొళగుంద: మండలంలోని ముద్దట మాగిలో గొల్ల చిదానందప్ప, అంబమ్మ దంపతులకు పెద్ద కుమారుడు తిమ్మారెడ్డి కుడికాలు చచ్చుబడి దివ్యాంగుడిగా మారాడు. రెండవ కుమారుడు మల్లికార్జున యాదవ్ శారీరిక దివ్యాంగుడిగా మారి తల్లిదండ్రులకు భారంగా మిగిలారు. ఇద్దరు కుమారులకు వికలాంగుల పెన్షన్ ఇంతవరకు మంజూరు కాకపోవడంతో తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయలేక పోయారు. వికలాంగుల పెన్షన్ కోసం ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాన్ని ఇచ్చిన ఎవరు పట్టించుకోలేదని చిదానందప్ప ఆరోపించారు. కొత్తగా వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలంటూ ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతికి శనివారం దివ్యాంగులైన తిమ్మారెడ్డి, మల్లికార్జునులు వినతి పత్రాన్ని సమర్పించారు.

వొకేషనల్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని బి,క్యాంప్‌నందున్న ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం నాడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్లు మరియు విద్యార్థులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన సమాజం, అభివృద్ధి చెందిన రాష్ట్రం సాధ్యమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను వేరు చేసి వేయడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, మల్లికార్జున, విజయశేఖర్, పార్థసారథి పటేల్, లక్ష్మి మరియు తదితరులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం సాధించాలి
- రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయం దిశగా అడుగులు
- దేశంలో వామపక్ష ఐక్యత ఎంతైనా అవసరం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్నూలు కార్పొరేషన్‌లో ప్రాతినిధ్యం సాధించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు అన్నారు. శనివారం సీపీఐ 17వ నగర మహాసభ శ్రీలక్ష్మీనరసింహ కళ్యాణ మండపంలో సీపీఐ నాయకులు డి.శ్రీనివాసరావు, వెంకటేష్, భారతి అధ్యక్షతన నిర్వహించారు. అంతకు ముందు ప్రాంగణంలో మహా సభల సందర్భంగా ఏర్పాటు చేసిన సీపీఐ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.జగన్నాథం ఆవిష్కరించారు. సీపీఐ నగర సహాయకార్యదర్శి సి.మహేష్ సంతాపం తీర్మాణం ప్రవేశపెట్టి ఇటీవల మృతి చెందిన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, గోవిందు, ఖాజాహుసేన్, పార్వతమ్మ, సుబ్బరాయుడు, జాతీయ రహదారిలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు, మావోయిస్టు నేత హిడ్మా మృతికి సంతాపం తెలియచేస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రామాంజనేయులు మాట్లాడుతూ మోడి 2012 అధికారంలోకి రాక ముందు తాము అధికారంలోకి వస్తే నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లధనం తిరిగి తెప్పించి పేదల కాతాల్లో వేస్తామని చెప్పి మూడువ సారి అధికా రంలోకి వచ్చినా ఏ ఒక్కటి అమలు చేయాలేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారన్నారు. 2004లో యూపీఏ-1 అధికారంలోకి వచ్చినపుడు కమ్యూనిస్టులు భాగస్వాములుగా ఉన్న ఆ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచారా హక్కు చట్టం, రైతులకు అనేక ఉపయోగపడే చట్టాలు తీసుకురావడం జరిగింద న్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగిం చడం దుర్మార్గ మన్నారు. దేశంలోని సంపద అంతా కొద్దిమంది చేతిలోకే పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జగన గణనతోపాటు కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో ఎవరూ సంతోషంగా లేరని, కార్పొరేట్ వారు మాత్రమే సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నార న్నారు. మెడికల్‌కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం దుర్మార్గమన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా తెలంగాణా రాష్ట్రం ఖమ్మంలో జనవరి 18న జరుగు లక్షలాది మందితో చేపట్టిన బారీ ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలలో కర్నూలు నగరంలో కార్పొరేషన్‌లో కనీసం నాలుగు నుండి 5 స్థానాలపై దృష్టి సారించి పోటీకి సిద్ధం కావాలని, కార్పొరేషన్‌లో ప్రాతినిధ్యం సాధించే దిశగా ముందుకు పోవాలన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండకడుతూ సీపీఐ కలసి వచ్చే పార్టీలను కూడకట్టుకుని మూడవ ప్రత్యామ్నాయం దశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.

దేశంలో వామపక్షాలు ఐక్యత కావాల్సిన అవసరం ఉంది : కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా నేపాల్ కమ్యూనిస్టు పార్టీ ఆదర్శంగా దేశంలో వామ పక్షపార్టీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తానని మావోయి స్టులను ఊచకోత కోస్తున్నారన్నారు. హిడ్మా బూటకు ఎన్‌కౌంటర్ తరువాత దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. సాయుధ పోరాటం సరైంది కాదని మావోయిస్టులు జనజీవన ప్రవంతిలోకి రావాలని ప్రజాసమస్యల పరిష్కారం కోసం కలసి పనిచేద్దామని మావోయిస్టులకు పిలుపు నిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. కగార్‌ను మొదట వ్యతిరేఖించి సీపీఐ అన్నారు. డిల్లీ నగర శివారులో ఏడాది కాలం పాటు జరిగిన ఆందోళన కారణంగా మూడు నల్లచట్టాలను రద్దుచేసిన బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78సం అయినా నేటికి రెండుపూట తిండిదొరకని పేదవారు ఉన్నారంటే పాలకు సిగ్గుపడాలన్నారు. రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్నూలు నగరంలో ప్రాతినిధ్యం సాధించాలని అందుకు ప్రణాళికా బద్దంగా పనిచేయాలన్నారు.

జిల్లాకు అధిక నిధులు కేటాయించాలి : దేశంలో అత్యధిక వెనుక బడిన జిల్లాలో కర్నూలు జిల్లా ఉందని ప్రభుత్వ సర్వేప్రకారం తెలుస్తుందని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి జిల్లా అబివృద్ధికి కృషిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి, పరిశ్రమలు తీసుకు వచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 400 కోట్లు వృదాగా ఖర్చుచేస్తూ కర్నూలు జిల్లాకు వచ్చిన మోడీ జిల్లాకు ఒక్క హామీ కూడా ఇవ్వకుండా పోవడం దారుణమన్నారు. మోడీ పర్యటన జిల్లా ప్రజలకు నిరాశ కలిగించిందన్నారు.జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయో కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీకి పీపీఐ సిద్ధంగా ఉందని ఇప్పటికే పోటీ చేసే స్థానాలను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు నగరం అభివృద్ధిపై పాలకులు దృష్టిసారించాలన్నారు. నగరంలో రోడ్లు,ఫ్లైఓవర్ బిడ్జిల నిర్మాణం చేయాలన్నారు. నగరంలోని 52 వార్డుల్లో శాఖలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలల్లో పోటీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని, ఇప్పటి నుండే ప్రణాళికా బద్ధంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడారు. నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి కార్యదర్శి నివేధిక ప్రవేశపెట్టారు.

నాణ్యమైన విద్య కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కోడుమూరు : కార్పొరేట్ స్కూళ్ల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జీవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జె రామచంద్రుడు అన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు శనివారం పీఎం శ్రీ ఐడెంటిటీ కార్డులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.రామచంద్రుడు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలకు గుర్తింపు కార్డులను సరఫరా చేసిన నేపథ్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జె రామచంద్రుడు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు యూనిఫామ్‌తో పాటు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ధరించి పాఠశాలలకు రావాలని సూచించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అనితకుమారి, విజయలక్ష్మి, అరుణ, మోహినిలత, వీరు పాక్షమ్మ, ప్రసన్నజ్యోతి, నవీనేపాటి, కృష్ణమూర్తి వీరప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ కెజి కిషోర్, సిబ్బంది గాజుల కృష్ణ మోహన్, పుల్లయ్య, కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పెద్దకడబూరు పంచాయతీ కార్యదర్శి సాయితేజ నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయన్నారు. వీధి దీపాలు, చేతి పంపులు సరిగా పని చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గ్రామంలో ఇన్ని సమస్యలు ఉన్నా పట్టించుకోక సీటుకే పరిమితమయ్యారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారించలేని పంచాయతీ కార్యదర్శిని తొలగించి వేరే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

గుంతకల్లు చేరిన ఓయాసిస్ జననీ యాత్ర

విశాలాంధ్ర - కర్నూలు : భారత దేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టీవ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జననీ యాత్ర గుంతకల్లు చేరింది. టైర్ 1, 2, 3 ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్, శ్రీనివాసులు, నారాయణ స్వామిలు హాజరై ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. జీవన శైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఓయాసిస్ జననీ యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఏఎంహెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హిమోగ్లోబిన్ పరీక్షల వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాల్లో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. గుంతకల్లు నుంచి ఈ జననీ యాత్ర ఎమ్మిగనూరు, కాంచీపురం తదితర ప్రాంతాల్లో అవగాహన కల్పించనుంది.

ఉపాధి హామీ ముద్దు.. వీజీ రామ్ వద్దు

విశాలాంధ్ర- ఎమ్మిగనూరు రూరల్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, మిషన్ అజీవిక గ్రామీణ్ అనే కొత్త బిల్లును తెచ్చిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ, రాష్ట్రాలపై పెను భారాలను మోపడాన్ని నిరసిస్తూ ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు కోరారు. పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎమ్మెల్) ఆధ్వర్యంలోసమావేశం నిర్వహించారు.ఆ పార్టీ నాయకులు రంగన్న, రాముడు, రాజు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందన్నారు. వలసలు నివారించి పేదలకు, కూలీలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందనీ యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల మద్దతుతో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ప్రవేశపెట్టి ఆమోదించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని వారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, గోనెగండ్ల సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాములు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సీపీఐ నాయకులు దాదావలి, ఉరుకుందు, నర్సింలు, నాగరాజ్, మల్లికార్జున గౌడ్, నీలకంఠపాల్గొన్నారు.

చురుగ్గా సాగుతున్న గోకుల షెడ్ల నిర్మాణం పనులు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని హె న్నూరు కొట్టాలలో గోకుల షెడ్ల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఒక్కొక్క గోకుల షెడ్ల నిర్మాణానికి రెండు లక్షల రూపాయల ప్రకారంగా నిధులు మంజూరయ్యాయని ఫీల్డ్ అసిస్టెంట్ ఊలు గప్ప శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన కొడాలి సునీతమ్మ, తుమ్మ విజయలక్ష్మి, మిక్కిలినేని శ్రీనివాసరావు, సాధాకలీలకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. గోకుల షెడ్ల నిర్మాణం చురుగ్గా సాగుతున్నాయి. సీనియర్ టీడీపీ నాయకుడు కొడాలి వేణుగోపాలరావు మాట్లాడుతూ పశువుల రక్షణ, పశుగణాభివృద్ధి, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని కొనియాడారు. కూటమి ప్రభుత్వం పశువుల రక్షణ కోసం గోకుల షెడ్ల నిర్మాణానికి అండగా నిలిచిందని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్, తుంగభద్ర ఎల్లెల్సీ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని శివప్రసాద్ సహకారంతో గోకుల షెడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. గోకుల షెడ్లను పశువుల యజమానులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొడాలి వేణుగోపాలరావు, సజ్జా రాఘవ కృష్ణ, మిక్కిలినేని శ్రీనివాసరావు, తుమ్మ రాజగోపాల్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉలుగప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథ జానకి రామ్ శనివారం మంత్రాలయం చేరుకున్నారు. వీరికి శ్రీ మఠం అధికారులు బ్యాంక్ అధికారులు స్వాగతం పలికారు. మొదటగా వీరు గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకుని, తదనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకున్నారు. శ్రీ మఠం అధికారులు ఐపీ నరసింహ, సురేష్, శ్రీపతి ఆచార్ బ్యాంక్ ఉన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడి పథకాలు గెలవాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి పథకాలు గెలవాలని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీ ఫుట్బాల్ క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి గుర్తింపు ఉందని, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో ఎక్కువ సమయస్ఫూర్తి ఉండాలని తొందర పడితే విజయాలు వర్తించవన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి 30 వరకు యూనివర్శిటీ ఆఫ్ కాలికట్ కేరళలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్బాల్ మెన్ ఛాంపియన్షిప్ పోటీలకు క్లస్టర్ యూనివర్సిటీ టీం ఆదివారం వెళుతుందన్నారు. ఈ టీంలో క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ , జి డి సి ఫర్ మెన్ కళాశాల విద్యార్థులు 16 మంది ఉంటారని టీం కెప్టెన్ అజయ్, టీం మేనేజర్ ఫణి నిఖిల్ హర్ష, కోచ్ విజయ్ కుమార్ టీం తో వెళతారని అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బీఆర్ ప్రసాద్ రెడ్డి, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ నాగరాజ్ శెట్టి, డాక్టర్ ఎం.నాగ అరుణ్ పాల్గొన్నారు.

న్యాయవాదుల హక్కుల సాధనకై ఉద్యమాలు తప్పవు

విశాలాంధ్ర - ఆలూరు : న్యాయవాదుల హక్కుల సాధన కోసం అవసరమైతే ఉద్యమాలు చేపడతామని ఇండియన్ అడ్వకేట్స్ లీగ్ జిల్లా అధ్యక్షుడు ఎన్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీలు ఆయన ఆవిష్కరించారు. ఎన్. కృష్ణయ్య మాట్లాడుతూ 1982 సంవత్సరంలో జస్టిస్ నేతృత్వంలో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఆవిర్భ వించిందని, అప్పటి నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. న్యాయవా దులకు ఎక్కడైనా అన్యాయం జరిగినా, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏ సంఘం ముందుంటుందంటే అది ఐఏఎల్ మాత్రమేనని స్పష్టం చేశారు. న్యాయవాదుల వృత్తి గౌరవాన్ని కాపాడటం, సంక్షేమం కోసం పోరాటాలు చేయడం ఐఏఎల్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆలూరు బార్ అసోసియేషన్ సభ్యులు వాయు జీవోత్తమరావు, లక్ష్యం కాంత్, ప్రసాద్, వీరన్న రావు, రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, డిసెంబరు 2025

జిల్లా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదు

విశాలాంధ్ర -ఆదోని: ఆదోని జిల్లాను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకొని మరింత ఉధృతంగా కొనసాగుతున్నాయి. ఈ దీక్షల్లో భాగంగా ఎంఆర్పిఎస్, జనసేన పార్టీ కార్యకర్తలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దీక్ష శిబిరానికి చేరుకొని తమ నిరాహార దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కోఆర్డినేటర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఆదోని జిల్లా ఏర్పాటు జరిగితే చుట్టుపక్కల ప్రాంతాలైన ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలు సమగ్ర అభివృద్ధి సాధిస్తాయన్నారు. జిల్లా కేంద్రం అందుబాటులోకి వస్తే వైద్య ఆరోగ్య సేవలు పేద, బడుగు, బలహీన వర్గాలకు మరింత చేరువ అవుతాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు దగ్గరగా ఉండటం వల్ల ప్రజలకు ఖర్చు, సమయం రెండూ ఆదా అవుతాయన్నారు. ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించి ఆదోని జిల్లాను ఏర్పాటు చేస్తే ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం ఆదోని మాజీ శాసనసభ్యులు ప్రకాశ్ జైన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవి శెట్టి మాట్లాడుతూ, ఈ ఉద్యమం ఇప్పటితో ఆగేది కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆదోని జిల్లాను అధికారికంగా ప్రకటించేంత వరకూ రిలే నిరాహార దీక్షలు నిరంతరంగా కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీ కతీతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్జీవోఎస్ నాయకులు ఈ దీక్షలకు మద్దతు మద్దతిస్తూ ఎన్జీవోస్ నాయకుడు శేఖర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పడితే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి దిశగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి రామ్ భీం నాయుడు, చంద్రకాంత్ రెడ్డి, చాపల గోపాల్, మున్న, ఎన్జీవోస్ నాయకులు మోహన్, శేఖర్, ఉలిగప్ప, మహేష్, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆదోని జిల్లా డిమాండ్‌కు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ స్పందన లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం, పరిశోధనా దృక్పథాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ను మొత్తం ఏడు థీమ్స్‌తో నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయి ప్రదర్శనలు డిసెంబర్ 16వ తేదీన, మండల స్థాయి ప్రదర్శనలు 17వ తేదీన, జిల్లాస్థాయి ప్రదర్శనలు 20వ తేదీన నిర్వహించామని కలెక్టర్ వివరించారు.. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన 11 మంది విద్యార్థులను ఈ నెల 23వ తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్య కూడా విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో కీలకమని కలెక్టర్ అన్నారు. శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రశ్నించే మనస్తత్వాన్ని, సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, సరైన అవకాశాలు, మార్గదర్శనం లభిస్తే వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం పాఠశాలలో కలెక్టర్ మొక్కను నాటారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, ఎల్.సుధాకర్ జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ అధికారి రంగమ్మ, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ లోకరాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో అభివృద్ధికి అవకాశం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పర్యావరణ పరిరక్షణతో అభివృద్ధికి అవకాశం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శనివారం కలెక్టరేట్ లో పర్యావరణంలో అవకాశాలు అన్న థీమ్ తో నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అధికారులు పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం వరకు అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్లి అక్కడ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సునయన ఆడిటోరియం ఆవరణలో జాయింట్ కలెక్టర్, డిఆర్వో, అధికారులతో కలిసి కలెక్టర్ చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణంలో అవకాశాలు అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేయడం అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.. అదే విధంగా ఈ నెల "పర్యావరణంలో అవకాశాల్లో భాగంగా చెత్త నుండి సంపద ఏ విధంగా తయారుచేయాలి అన్న అంశంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చెత్తను ఎక్కడ అంటే అక్కడ పడవేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరు చేసి చెత్త సేకరించే సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటిలో ముస్తాబు(విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం) కార్యక్రమాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది కర్నూలు జిల్లాలో ప్లాంటేషన్ ఎక్కువగా చేయడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువగా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇల్లు లేదా కార్యాలయంలో మనంలేని సమయంలో బల్బ్, ఫ్యాన్‌లను ఆపివేసి విద్యుత్ ఆదా చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తొలుత కలెక్టరేట్‌లోని కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. కారిడార్‌లలో శుభ్రంగా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలను నిర్వహించి స్వచ్ఛత మీద ప్రజలకి అవగాహన కల్పిస్తున్నామని, కలెక్టరేట్ కార్యాలయాల్లోనే శుభ్రత లేకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. టీ కప్పులను, భోజనం తిని, ప్లేట్‌లను పడేశారని, కార్యాలయాల కారిడార్ లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు..

గుడిపాడులో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని గుడిపాడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు పశు వైద్యులు చికిత్సలు చేశారు. శనివారం రాష్ట్రీయ గోకుల మిషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 35 పశువులకు వైద్య చికిత్స చేసినట్లు పశు సంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమంత్ కుమార్, ఉప సంచాలకులు డాక్టర్ వసంత లక్ష్మి, రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పశువులపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించి ముందస్తు పరీక్షలు చేయించిన తర్వాత చికిత్సలు చేపించాలని అన్నారు. ఉచిత పశువైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పశువుల సంరక్షణకు కృషి చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్, మల్లన్న, సుబ్బయ్య, సునీల్ కుమారు, సాగు నీటి సంఘము అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, గొర్రె కాపరి గంగారాముడు, రైతులు సిబ్బంది ఉమామహేశ్వరి తదితరులు ఉన్నారు.

చేతి పంపుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక ఎస్సీ కాలనీలోని నాల్గో వార్డులో గత కొన్ని రోజులుగా నిరుప యోగంగా ఉన్న చేతి పంపుకు శనివారం మెకానిక్ పౌలయ్య మరమ్మ తులు చేపట్టారు. కొత్త పరికరాలు అమర్చి నీరు వచ్చేలా చర్యలు తీసుకు న్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేతి పంపులు చెడిపోయి నట్లైతే మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.

రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలి

విశాలాంధ్ర-గోనెగండ్ల: వ్యవసాయ ఋణాలు రైతులు సకాలంలో రిన్యువల్ చేసుకోవాలని జిల్లా రిజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, గోనెగండ్ల ఎస్బీఐ బ్యాంకు చీఫ్ మేనేజర్ టి.నరేష్ బాబు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మధు మనోహర్, రిలేషన్ సిఫ్ మేనేజర్ రవికుమార్‌లు అన్నారు. అన్నదాత ఉత్సవాలు అందులో భాగంగా గోనెగండ్ల ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతి థులుగా జిల్లా రిజినల్ మేనేజర్ టి.శ్రీనివాసులు, హాజరు అయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బ్యాంకులో సకాలంలో క్రాఫ్ లోన్స్, రీన్యవల్, కేఎస్ ఆర్, కేఎఫ్ ఈఎల్, డైరీ, పీఎఫ్ ఎంఈ, రైతులకు సంబంధించిన ఇతర రుణాల గురించి వివరించారు. ఉసేన్ ప్ప, కె.రాఘవేంద్ర, రవి, సత్య వతి, మినీ బ్యాంకు బీసీలు, శివ, బడేసానాయుడు, అక్బర్ పాల్గొన్నారు.

బాబు వల్లే గ్రామాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - హొళగుంద: ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం.నబీ అన్నారు. గజెహళ్లిలో శనివారం ఉపాధి నిధులు రూ.5 లక్షలతో మాజీ జెడ్పీటీసీ సభ్యులు తిమ్మారెడ్డి ఇంటి నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పూజలు చేసి పనులు ప్రారంభించారు. నబీ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వైకుంతం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంత ప్రసాద్ సహకారంతో గ్రామానికి రూ.10 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారులన్నీ బాగుపడుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నా యన్నారు. కొత్త రోడ్డు వెయ్యడం వల్ల ప్రజల రాకపోకలకు ఎంతో అనుకూలమవుతుందన్నారు. సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ ఆధ్వర్యంలో కొత్త రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు గజ్జహళ్లి తిమ్మారెడ్డి, ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నబి, టీడీపీ నాయకులు గిరిమల్ల, పంపావతి, రామలింగ, రామ, వర్క్ఇన్‌స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయండి

విశాలాంధ్ర -హొళగుంద: మండలంలోని ముద్దట మాగిలో గొల్ల చిదా నందప్ప, అంబమ్మ దంపతులకు పెద్ద కుమారుడు తిమ్మారెడ్డి కుడికాలు చచ్చుబడి దివ్యాంగుడిగా మారాడు. రెండవ కుమారుడు మల్లికార్జున యాదవ్ శారీరిక దివ్యాంగుడిగా మారి తల్లిదండ్రులకు భారంగా మిగిలారు. ఇద్దరు కుమారులకు వికలాంగుల పెన్షన్ ఇంతవరకు మంజూరు కాకపోవడంతో తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయలేక పోయారు. వికలాంగుల పెన్షన్ కోసం ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాన్ని ఇచ్చిన ఎవరు పట్టించుకోలేదని చిదానందప్ప ఆరోపించారు. కొత్తగా వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలంటూ ఆలూరు నియో జకవర్గం టీడీపీ ఇంచార్జ్ వైకుంతం జ్యోతికి శనివారం దివ్యాంగులైన తిమ్మారెడ్డి, మల్లికార్జునులు వినతి పత్రాన్ని సమర్పించారు.

వొకేషనల్ కళాశాలలో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నగరంలోని బి,క్యాంప్ నందున్న ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం నాడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్లు మరియు విద్యార్థులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన సమాజం, అభివృద్ధి చెందిన రాష్ట్రం సాధ్యమవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను వేరు చేసి వేయడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, మల్లికార్జున, విజయశేఖర్, పార్థసారథి పటేల్, లక్ష్మి మరియు తదితరులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల మంచి చేసే నాయకుడు జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రజలు మంచిగా ఉండాలన్న ఆలోచనతో మంచి పనులను చేసే నాయకుడు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఒక్కడేనని ఆ పార్టీ యువజన సంఘం ఆదోని మండల ఉపాధ్యక్షుడు ఆరెకల్ నాగరాజు ఓ ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులు చిరస్థాయిగా నిలుచుండిపోయే విధంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రకటనకు, ఫ్లెక్సీలకు, వాగ్దానాలకి పరిమితమైందని ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో దర్శనమిస్తోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పదవులను ఇచ్చి ప్రజలకు సేవ చేసేటటువంటి సదావకాశాన్ని కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అండదండలతో పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికై సేవ చేసుకునే అవకాశం తనకు దక్కిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నేడు జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదోని నియోజకవర్గంలో ఎంతో అట్టహాసంగా జరుపుకునేందుకు నాయకులు కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా ఉన్నారన్నారు.

క్లస్టర్ ఉపాధ్యాయుల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - కోడుమూరు : జీవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు ఆధ్వర్యంలో క్లస్టర్ ఉపాధ్యాయుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి జె రామచంద్రుడు తోపాటు మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల నుండి ఆంగ్లం, హిందీ, గణితం, భౌతిక శాస్త్రం తదితర ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 180మంది హాజరయ్యారు. సమావేశంలో ఉన్నత పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక,పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపు తదితర అంశాలపై మాట్లాడారు.అలాగే ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ ఫలితాల ఆధారంగా విద్యార్థులు చదవడం,రాయడం నైపుణ్యాల అభివృద్ధిపై వారు చర్చించారు.అలాగే మండల విద్యాధికారి జె.రామచంద్రుడు తోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యలో మెరుగైన ఫలితాల కోసం పలు సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి, గోరంట్ల ప్రధానోపాధ్యాయులు బాలేంధరావు,పల్లె పుల్లారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ- ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు : ప్రపంచవ్యాప్తంగా ప్రతిభ చూపిన క్రీడాకారులకే అధిక గుర్తింపు ఉందని కర్నూలు నగర కార్పొరేటర్లు నారాయణరెడ్డి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి,నాగలక్ష్మి రెడ్డిలు అన్నారు. కర్నూలు జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు 44 వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల షూటింగ్ బాల్ పోటీలను రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి జోసఫ్, కర్నూలు జిల్లా ఒలంపిక్స్ సంఘం సీఈవో విజయ్ కుమార్, సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసులు,జిల్లా ఒలంపిక్స్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, కేడీసీసీ మాజీ డైరెక్టర్ రమణారెడ్డి, యువ నాయకుడు హనుమంతు రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో తమకు నచ్చిన క్రీడలో అంకితభావంతో సాధన చేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. క్రీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందింటుందన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దడం తోపాటు పతకాలు సాధించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు.రాష్ట్ర కార్యదర్శి జోసెఫ్ మాట్లాడుతూ 17 జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పోటీలకు హాజరైనట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి మొదటి వారంలో మహారాష్ట్ర రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు. అంతకుముందు అతిథులకు క్రీడాకారులు కవాతు నిర్వహించి గౌరవ అందాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం ప్రతినిధులు రత్నం, సురేంద్ర తదితరులు హాజరయ్యారు.

కంటి సమస్యలను తొలిదశలో గుర్తిస్తే నివారణ సులభతరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, బాలసాయి కంటి ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నైస్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ కార్యాలయ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా అవసరమైన 20 మందికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ త్రినాథ్ కుమార్ మాట్లాడుతూ కంటి సమస్యలను తొలి దశలో గుర్తిస్తే నివారణ సులభతరం అవుతుందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యంతో పాటు డిజిటల్ పరికరాలను ఎక్కువగా వాడడం వల్ల చాలామంది కంటి సమస్యల బారిన పడుతున్నారన్నారు. లయన్స్ జిల్లా గవర్నర్ అడ్వైజర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు పోషకాహార లోపంతో పాటు డిజిటల్ యుగంలో కంప్యూటర్లు స్మార్ట్ ఫోన్లు తదితర పరికరాలు వినియోగం గణనీయంగా పెరగడం వల్ల కంటి కండరాలపై ఒత్తిడి పెరిగి కళ్ళు మంట, కళ్ళు పొడిబారడం, తలనొప్పి, కళ్ళు ఎర్రబడడం, కళ్ళలో నీరు కారడం లాంటి లక్షణాలు ఎక్కువ మందిలో కనబడుతున్నాయన్నారు. సమస్య ఏర్పడినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోకపోతే దీర్ఘకాలిక సమస్యలు బారిన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ విశ్వ భారతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్, రిటైర్డ్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ రంగనాథ్, మురారి శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని రాయలసీమ విశ్వ విద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవ రావు అభిప్రాయపడ్డారు. మూడవ శనివారం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో వర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ ఆఫీసుతో పాటు, క్యాంపస్‌లోని బ్యాంకు పరిసరాల్లో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్సిటీ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో అవకాశాలుఅనే అంశంగురించి వర్సిటీ క్యాంపస్లో నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కమ్యూనికేషన్, స్వయంఉపాధి మొదలైన అంశాల్లో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దాంతోపాటు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర, ముస్తాబు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన అవసరముందన్నారు. అందులో భాగంగా పరిశుభ్రతను కాపాడటంలో ప్రతిఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగాలవారు పి.రుద్రవరం, నూతన పల్లె గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తూ గ్రామీణులను చైతన్యపరచడం సంతోషకరమని ఆచార్య బసవరావు హర్షం వ్యక్తంచేశారు. క్యాంపస్లో చెత్తా చెదారాన్ని శుభ్రంచేసిన వాలంటీర్లను వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్‌టీకే నాయక్ అభినందించారు. వర్సిటీ పరిసరాలను ఆహ్లాదకరంగా మలచుకోవడంలో విద్యార్థులంతా కలిసికట్టుగా కృషి చేయాలని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను వర్సిటీలో పెద్దఎత్తున నిర్వహించడం పట్ల కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంవల్ల దోమల బెడదను, తద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చునని వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె.వెంకటరత్నం, డాక్టర్ బి.విజ యుడుతోపాటు విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్రంలో ఉన్న 500 జనాభా గల గిరిజన తండాలను, ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలని సీపీఐ అనుబంధ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ కార్యాలయంలో శనివారం మీడి యాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని ప్రధానం మాచర్ల వినుకొండ పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పలు మండలల్లో 500 వందల పైచిలుకు జనాభా ఉన్నారని, అటువంటి మండలాలను పంచాయ తీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గిరిజన తండాలు అభివృద్ధి చెందడం లేదన్నారు.ప్రధాన గ్రామాలకు శివారుగా ఉన్న తండాలు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండుటచేత విద్యకు, వైద్యానికి రవాణాకు రోడ్డు సౌకర్యాలు లేక త్రాగునీటి వసతి లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోని శివారు తండాలను పాలకులు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా 500 జనాభా పైచిలుకు గల తండాలను వెంటనే సర్వే జరిపించి పంచాయతీలుగా గుర్తించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ విషయమై తగు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర దినోత్సవం

విశాలాంధ్ర-కారంపూడి: మూడో శనివారం సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నెల ప్రత్యేక అంశమైన పర్యావరణంలో అవకాశాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో చెత్తను సక్రమంగా సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ ఎంసీఓ సుబ్బారావు, హౌసింగ్ ఏఈ బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛ వినుకొండ లక్ష్యంగా ముందుకు సాగుదాం

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ. స్వర్ణాంధ్రలో భాగంగా వినుకొండ పరిసరాలను పరిశుభ్రం చేయించి స్వచ్ఛ వినుకొండకు తీర్చిదిద్దుటమే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అనే ఆలోచనను పక్కనపెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారనే భావన పెంపొందించుకోవాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్రకు బాటలు వేస్తున్నారని, ప్రజలందరూ సహకరించి ఆరోగ్య ఆంధ్రను సాధించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ అసమర్థత పాలనతో రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్త పేరుకు పోయిందని, చెత్త పన్ను వసూలు చేసి చెత్తను తొలగించకుండా చెత్త ప్రభు త్వంగా చరిత్రకెక్కిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో పేరుకు పోయిన లక్షల టన్నుల చెత్తను తొలగిస్తూ ఇప్పటికీ 90 శాతం పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11.75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి అక్క చెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిారు. నాడు జగన్మోహన్ రెడ్డి పచ్చని చెట్లను నరికే సంస్కృతి తెస్తే నేడు చంద్రబాబు పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటేందుకు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి..

ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్నారులను పోలియో కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాన్ని ఛేదించిన ఎస్సై

మార్కెట్ యార్డ్ చైర్మన్ చొరవతో బాధితునికి నగదు అప్పగింత

విశాలాంధ్ర - వినుకొండ : సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బాధితుడు పోగొట్టుకున్న నగదును కేవలం 10 రోజుల్లోనే రికవరీ చేసిన అయినవోలు ఎస్సై కృష్ణారావు సమర్థతను చాటుకున్నారు. నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఓగిపోయిన గోపి అనే వ్యక్తి గేదెల కొనుగోలు నిమిత్తం ఒక ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకోగా, ఆ మొత్తం అతని ఖాతాలో జమ అయింది. అయితే, నగదు తీసు కోవడానికి బ్యాంకుకు వెళ్లిన గోపికి, తన అకౌంట్‌లో డబ్బులు లేవని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు యూపీఐ ద్వారా ఆ సొమ్మును కాజేసినట్లు తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. బాధితుడు ఈ విషయాన్ని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి బాధితుడిని వెంటబెట్టుకొని అయినవోలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఆయన సానుకూ లంగా స్పందించి, ఈ సైబర్ నేరాన్ని సవాలుగా తీసుకున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టిన ఎస్సై, కేవలం పది రోజుల్లోనే నేరాన్ని ఛేదించి బాధితుడి నగదును రికవరీ చేశారు. శనివారం పోలీసు స్టేషన్‌లో బాధితుడు గోపికి ఆ నగదును అందజేశారు. సకాలంలో స్పందించి తనకు న్యాయం చేసిన ఎస్సైకి, సహకరించిన మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెనగండ్ల యోగేశ్వరరావు , తలార్లపల్లి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిపూడి యేసురత్నం పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పర్యావరణ రంగంలో అవకాశాలు థీమ్‌తో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాల పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉషోదయ సోలార్ అండ్ ఆగ్రి వారి సహకారంతో విద్యార్థులకు సోలార్ విద్యుత్ గురించి ఫీల్డ్ విజిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సోలార్ ప్యానెల్స్ సూర్యరశ్మి నుండి ఉచిత, పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, నెలవారీ కరెంట్ బిల్లులను తగ్గించడంలో 70-80 శాతం వరకు ఆదా అవుతాయాన్నారు. ఇవి కాలుష్య రహితమైనవి, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ. సోలార్ స్వచ్ఛమైన శక్తి వనరు దీని వల్ల బొగ్గు, గ్యాస్ వంటి ఇందనాల అవసరం ఉండదని, ఫలితంగా గాలి కాలుష్యం మరియు గ్రీన్ హౌస్ వాయువుల విడుదల తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షకీలా దస్తగిరి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ కోసం మన వంతు బాధ్యతగా పర్యావరణాన్ని హాని చేయకుండా కాలుష్యాన్ని నివారించడం కోసం మొక్కలను నాటడం, తడి చెత్త పొడి చెత్త వెరుచేయడం,సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బదులు క్లాత్ మరియు జూట్ బ్యాగ్స్ వాడటం, తడి చెత్తతో హోమ్ కంపోస్ట్ తయారు చేయడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పర్యావరణానికి మేలు చేసే వాటిని ఆవిష్కరిస్తూ,వాటి సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది, ప్రజా నాయకులు పి.సైదారావు ,మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, ఉషోదయ సోలార్ అండ్ అగ్రి సంస్థ వారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ,32 వార్డ్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలకు టీవీ అందజేత

విశాలాంధ్ర- మాచవరం: మండలంలోని మొర్జంపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ కు స్నేహ హస్తాలు ఫౌండేషన్ సభ్యులు శనివారం ఆండ్రాయిడ్ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ స్నేహ హస్తాలు సమస్త వారు చెప్పిన విధంగా నెల రోజుల్లో పాఠశాలకు టీవీని అందజేసినందుకు వారిని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారికి ఎంతో రుణపడి ఉన్నామని పరిచయాలు వెలకట్టలేని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - నరసరావుపేట : నేస్తం" ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఎల్వి ప్రసాద్ నేత్రాలయం (ధూళిపాల) వైద్యులు ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని, అవసరమైన వారికి మందులను, ఆపరేషన్లను ఉచితంగా నిర్వహిస్తారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

నేడు సీపీఐ ఏరియా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర- మాచర్ల : ఈ నెల 21న స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏరియా కౌన్సిల్ సమావేశం జరగనున్నట్లు ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సెక్రటరీ మారుతి వరప్రసాదరావు హాజరవుతారన్నారు. పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి ఈ నెల 26కు 100 సంవత్సరాలు పూర్తి కానున్నాయన్నారు. సమావేశంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వాల నమోదు, నిధి సేకరణ వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కాలంలో సమావేశానికి ఏరియా పరిధిలోని అన్ని మండలాల శాఖ కార్యదర్శిలు కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు.

పారదర్శకంగా సర్వేలు చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి: సర్వేలు తప్పులతడకగా కాకుండా పారదర్శకంగా చేపట్టాలని సర్వే సిబ్బందికీ ఎంపీడీవో పి.సుగుణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వామిత్వ,ఓఎస్ఆర్ సర్వేలపై ఒక్క రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ పీ4 కార్యక్రమం (సీవిఏపీ యూనిట్) కోఆర్డినేటర్ యం సాంబశివరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ట్రైనర్ శేషగిరిరావు స్వామిత్వ, ఓఎస్ఆర్ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్, సర్వే అసిస్టెంట్లు,వీఆర్వోలకు శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తమ రాజు,ఏఓ శివప్రసాద్, జీఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు

విశాలాంధ్ర - దాచేపల్లి : దేశ వ్యాప్తంగా ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 8న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 23తో ముగియనున్నాయి. దీనిలో భాగంగానే ఎస్బీఐ నడికూడి శాఖ నేతృత్వంలో శుక్రవారం రాత్రి సారంగపల్లి అగ్రహారం గ్రామంలో రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఎస్బీఐ అమరావతి సర్కిల్ అగ్రికల్చర్ బిజినెస్ యూనిట్ డిప్యూటీ జనరల్ మేనేజరు మాణిక్యాంబ, నరసరావుపేట రీజనల్ మేనేజరు రవికుమార్, నరసరావుపేట చీఫ్ మేనేజరు పాల్, నడికూడి చీఫ్ మేనేజరు పుష్పరాజు, తుమ్మల చెరువు, రెంటచింతల మేనేజర్లు స్వామి, రాజుతో పాటు కిరణ్, ఝిళినీకాంత్ తదితరులు మాట్లాడారు. వివిధ వ్యవసాయ రుణాలకు సంబంధించిన రుణాల గురించి రైతులకు మంచి అవగాహన కల్పించారు. అనంతరం 14 మంది రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, ఏఐఎం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొండవీటి కొండలరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాతలను ఆకట్టుకున్నాయి.

జేడ్పీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: జిల్లా పరిషత్ ఆదర్శ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ సమాజం అయితే ప్రేమ , శాంతి నిలయం అవుతుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుదని, అందుకే మనం ఏసుక్రీస్తు వారు మనకు అందించిన ప్రేమ,శాంతి,దయ, కరుణ, సహనం వంటివాటిని అనుసరిస్తూ కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివరావు, సుధాకర్, న్యామతుల్లా, అనిత, కవితలతో పాటు స్థానిక సిబ్బంది తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రైతు శాస్త్రవేత్తల సమ్మేళనం

విశాలాంధ్ర-యడ్లపాడు: నరసరావుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నేతృత్వంలో శనివారం జగ్గాపురంలోని పోపూరి వారి కళ్యాణ మండపంలో రైతు సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు తమ పరిశోధనలను ప్రదర్శించారు. వ్యవసాయ రంగాన్ని అనుబంధ రంగాలతో జోడించి వాణిజ్యపరంగా ముందుకు పోతే లాభసాటిగా వుంటుందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివ నారాయణ వివరించారు. సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ హరిప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా క్షేత్రం సహ సంచాలకులు డాక్టర్ ఎన్విఐఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీలత,డాక్టర్ ఉష, ఉద్యానవన శాఖ మాజీ డైరెక్టర్ పోపూరి శివరామకృష్ణ, గ్రామస్తులు ముద్దన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతలో బద్ధకం వద్దు: నాయక్

విశాలాంధ్ర - నరసరావుపేట : వసతి గృహ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో బద్ధకాన్ని విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కార్యదర్శి ఎం.ఎం నాయక్ కోరారు. స్థానిక పెద్ద తురకపాలెం గిరిజన సంక్షేమ వసతి గృహంలో శనివారం నిర్వహించిన పాఠశాల ముస్తాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా లతో కలిసి ఎం.ఎం నాయక్ పాల్గొన్నారు.సమావేశంలో ఎం. ఎం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిశుభ్రత సైతం అంతే ముఖ్యమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం అవసరం రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహిస్తోందన్నారు. పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు మీద శ్రద్ధ పెట్టగలమని గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి అన్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ వసతి గృహంలో నేర్చుకున్న మంచి అలవాట్లు జీవితాంతం కొనసాగాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులందరిలో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ, పర్యవేక్షించేందుకు ఐదు మంది లీడర్లను ఎంపిక చేయడం జరిగిందని, భవిష్యత్తులో లీడర్ల అవసరం లేని విధంగా విద్యార్థినులు పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థినులతో వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి, అద్దాలను బహూకరించారు.

శాంతి కాలనీలో అన్నదానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రతి ఒక్కరు రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని, అన్నదానం చేసిన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉంటాయని జన చైతన్య సమితి(జెసిఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బొరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్‌కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి మండలంలోని 75 తాళ్లూరు శాంతి కాలనీలో జెసిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహార వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు ఉన్నారు.

కమనీయం.. శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తితిదే వారిచే ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన దేవదేవుని కళ్యాణం నభూతో నభవిష్యత్ అన్న సంధాన జరిగింది. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తుల గోవిందనామ స్మరణతో పిడుగురాళ్ల పట్టణం తిరుమల శోభను సంతరించుకుంది. తిరుమల నుంచి ఉత్సవ విగ్రహాలు, పండితులు, అన్నమయ్య కీర్తనల గాయకులు తరలివచ్చారు. భారీ వేదిక పై తిరుమల ఆలయ అకృతులతో కల్యాణ వేదిక సిద్ధం చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, సతీమణి నాగమణి పీటలపై ఆశీనులై తిరుమలేశుని కల్యాణాన్ని కనులవిందుగా జరిపించారు. నియోజకవర్గంలో పలు గ్రామాలు, పట్టణాలు నుంచి వేలాదిగా భక్తులు స్వామి వారి కల్యాణాన్ని చూసేందుకు తరలివచ్చారు. పోలీసులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు సేవలందించారు. వేడుకలకు నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తితిదే బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నన్నూరి నర్సిరెడ్డి, కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ బి కృష్ణారావు, డిఆర్ఓ మురళి, ఆర్డీఓ మురలీకృష్ణ, డిఎస్పీ జగదీష్ తోపాటు పలువురు జిల్లా, డివిజన్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలు సందర్భంగా పిడుగురాళ్ల ప్రధాన వీధులు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా వెలుగొందాయి.

ఏఐవైఎఫ్ నాయకుడు సుభానికి ఘన సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ యూత్ ఆధ్వర్యంలో రష్యాలో జరిగిన అంతర్జాతీయ సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా హాజరై తిరిగి వచ్చిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీపీఐ నాయకులు షేక్ సుభానిని చిలకలూరిపేటలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఓల్డ్ గన్ని యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ, భారతదేశం మొత్తం మీద సీపీఐ తరపున కేవలం ఇద్దరికే రష్యా సమావేశాలకు వెళ్లే అవకాశం దక్కిందని, అందులో మన రాష్ట్రం నుండి, ముఖ్యంగా చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన సుభాని ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై భారత యువత గళాన్ని వినిపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సుభానిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ జిలాని, ఓల్డ్ గన్ని యూత్ అధ్యక్షుడు షేక్ నాసర్వలి, శేషారెడ్డి, సైదా వలి, ఖాదర్ వలీ, అల్లాబక్షు తదితరులు పాల్గొని సుభానికి అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

క్రీడల్లో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-ఈపూరు: విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పతకాలు గెలవడానికి మాత్రమే కాకుండా జీవితంలో క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తాయని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఏ. కార్తికేయ ఈనెల 18, 19 తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో, చలపతి ఇంజనీరింగ్ కాలేజ్ (లాం) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల బ్యాడ్మింటన్ పోటలలో ప్రతిభ కనబర్చి విజయం సాధించాడు. కార్తికేయ, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పురుషుల బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికయ్యాడు. 2026 జనవరి 3 నుండి 6వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ, వడ్డేశ్వరంలో జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు .విజయానికి గుర్తింపుగా ఎంపికైన విద్యార్థి ఏ.కార్తికేయను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్. అరవింద్, ఎం.దాసు, ఏ.సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.

డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి: మండల డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్ డబ్ల్యూఎస్)గా టీవీవి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ప్రసాద్ పదోన్నతిపై దుర్గి డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ప్రభుత్వం ఇటీవలే గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల పర్యవేక్షణ కోసం పంచాయతీ అధికారులు, కార్యదర్శులను పదోన్న తులపై డిప్యూటీ ఎంపీడీవోలుగా నియామకం చేపట్టిన సంగతి తెలిసిందే.

పంచాయతీ కార్యాలయ అటెండరు మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : పంచాయతీ కార్యాలయం అటెండరు భీమవరపు వెంకటేశ్వర్లు మృతి చెందారు. దీంతో చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య శనివారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు. వైసీపీ శ్రేణులు షేక్ ఖాదర్ బాషా, షేక్ ఘన్ను బుడే పాల్గొన్నారు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్ మృతిపై సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కార్మికుల సంక్షమం పట్ల చిత్తశుద్ధితో ప్రయత్నించే వ్యక్తి శానిటరీ ఇన్సపెక్టర్ రమణారావు అని సీపీఐ నాయకులు కొనియాడారు. ఈ నెల 18న మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని పార్టీ నాయకులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ చిలకలూరిపేట నాయకులు శనివారం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల వేగంగా స్పందించేవారని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు,చెరుకుపల్లి సృజన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య,అంజయ్య తదితరులు ఉన్నారు.

పంచాయతీల్లో ఆదాయం పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రామ పంచాయతీలకు ఆదా యం పెంపుదల ఎలా అంశంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ ఉల్లంగుల వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓలు గీతా లలితకుమారి, భీమవరపు సాంబిరెడ్డి, వ్యవసాయాధికారి కంచర్ల వెంకటేష్, ఎంఓటీ అమరేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అదేవిధంగా కుటుంబ సర్వేపై కూడా అవగాహన కల్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన, ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెండు చుక్కలే నిండు జీవితానికి భరోసా

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెద్దకూర పాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పోలియో నిర్మూలనకై దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి అవగాహన కల్పిస్తున్నాయని. డాక్టర్ విద్య వెలుగొండ రెడ్డి ఆదిత్య అన్నారు. ఆదివారం మండలంలో పల్స్ పోలియో సెంటర్లో ఏర్పాటు చేశారని అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. శనివారం ప్రాథమిక, జడ్పీ పాఠశాల పుర వీధుల్లో అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలుఆశా కార్యకర్తలు పరిశుద్ధ స్వప్న, సుఫియా, విజయలక్ష్మి, ఖైరున్, నజీరున్, త్రివేణి, అనూష పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగం గా మండల కేంద్రమైన పెదకూరపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే అలాంటి వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇమామ్బీ, మహిళా సంరక్షణ కార్యదర్శిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ నాయకులు మృతి

విశాలాంధ్ర- పెదకూరపాడు: మండల పరిధిలోని 75తాళ్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రావులపాటి అనిల్ (38) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లు స్థానిక నాయకులు తెలిపారు. జిల్లా టీడిపి కార్యదర్శి అత్తిమల రమేష్ మండల టిడిపి అధ్యక్షులు వేటూరి బ్రహ్మయ్య స్థానిక నాయకులు కల్వ సుందరా మిరెడ్డి జోన్నవరపు రామకోటిరెడ్డి కొల్లి వెంకటరెడ్డి జంగాల ప్రసాద్ ఎన్నో శ్రీనివాసరెడ్డి గంట నాగేశ్వరరావు కూటమి నేతలు పాల్గొనిభౌతికని సందర్శించి నివాళులర్పించారు.

కోటనెమలిపురిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-రాజుపాలెం: కోటనెమలిపురిలో ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు మన పరిశుభ్రత-మన ఆరోగ్యం కార్యక్రమాలని నిర్వహించారు. స్వయంగా ఆయుర్వేద ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. పచ్చదనం-పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య,రాణి, అలేఖ్య,సాంబయ్య,అచ్చమ్మ, ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.